
# 3. చెలిమి విలువ

**నేపథ్యం :-**




''దోస్తిని మించింది లేదు లోకాన
రత్నాల కంటె అది మిన్న తూకాన
మిత్రుడే కావాలి సుఖమున, శోకాన
అతడు లేకున్నచో నరకమే కాన''
– దాశరథి

మరి అలాంటి చెలిమి యొక్క విలువను ఇప్పుడు తెలుసుకుందాం.



ఊరిలోన జరుగుచున్న
తిరుణాళ్లను చూడగోరి
బాలుడొకడు మిత్రునితో
వెళ్లినాడు ఆ చోటికి... **1.**

చక్కనైన శివుని బొమ్మ
చూసి భక్తి పెంపొందగ
ముచ్చటపడి తగిన వెలను
ఇచ్చి కొనెను ఆ బాలుడు **2.**

తీర్థమంత తిరిగి చూచి
తిమిరమలము కొన్నంతనె
వింతలెల్ల జెప్పుకొనుచు
వచ్చు చుండినారు వారు **3.**


వారు దూరమేగు సరికి
వీధి మలుపు తిరుగుచోట
వేగముతో బండి ఒకటి
వెనక నుండి వచ్చుచుండె... **4.**

మాటలందు మునిగివారు
చూడ లేదు బండిరాక
ప్రక్కనున్న మిత్రుడపుడు
పడబోయెను బండి క్రింద... 5.

అపాయమ్ము గాంచినట్టి
ఆ బాలుడు బొమ్మ విసిరి
పారవేసి తన మిత్రుని
దూరముగా నెట్టినాడు.. 6.

బండి అంత దాటిపోయె..
గండమంత గడిచి పోయె.
ముక్కువతో కొన్న బొమ్మ
ముక్కలాయె రోడ్డు పైన 7.

బొమ్మ పగిలి నందుకతడు
ఏమాత్రం ఏడ్వలేదు
అమ్మ కొట్టు ననుచు మదిని
అధైర్యమ్ము చెందలేదు.. 8.



అపాయమ్ము నుండి చెలుని
ఆదుకొంటి చాలనుచును..
సాగిపోయె మిత్రునితో
సరదాగా తన ఇంటికి... 9.

చిన్న నాడె సాహసమును
చూపి చెలుని రక్షించెను..
బాలలందర కత డొక్క
మేలు బాట చూపించెను.. 10.

నరేంద్రుడను పేరుతోడ
మురిపెముగా పెరిగినాడు
ఆధ్యాత్మిక తత్త్వమ్మును
అతడు బాగ ఎరిగినాడు **11.**

పర దేశము లందాతడు
భరతవాణి వినిపించెను..
"వివేకానంద స్వామి"గ
విమలయశము గడియించెను... **12.**

## I. వినండి–సంభాషించండి.

1. తిరుణాళ్ళను చూశావా? అక్కడ ఏమి జరుగుతుంది?
2. నీవు ఎటువంటి వారిని నీ మిత్రులుగా ఎంచుకొంటావు?
3. నీవు నీ మిత్రునకు ఎప్పుడైనా సహాయం చేశావా? వివరించు.

## II. చదవండి–ఆలోచించండి–రాయండి.

### పదజాలం పెంపొందించుకుందాం.

వెల = ధర, తీర్థము = పుణ్య క్షేత్రము; తిమిరము + అలుముకొన్నంతనే = చీకటి వ్యాపించి నంతనే; ఏగుట = వెళ్ళుట; కాంచుట = చూచుట; గండము = ప్రమాదము; మక్కువ = ప్రేమ; మది = మనస్సు;
చెలుడు = మిత్రుడు; ఆదుకొనుట = కాపాడుట; బాట = మార్గము; ఎరుగుట = తెలిసికొనుట; పర = ఇతర;
వాణి = మాట; విమల = నిర్మలమైన, స్వచ్ఛమైన; యశము = కీర్తి; గడించుట = పొందుట.

## III. వినండి – చర్చించండి – రాయండి.

### అ. జవాబులు రాయండి.

1. బాలుడు తన మిత్రునితో వెళ్ళిన ప్రాంతము.
2. తిరుణాళ్ళలో బాలుడు కొన్న వస్తువు.
3. ప్రమాదాన్ని గ్రహించిన బాలుడు ఏమి చేశాడు?
4. బాలురకు నరేంద్రుడు చూపిన బాట.

### ఆ. ఖాళీలను సరియైన పదాలతో పూరించండి.

1. చక్కనైన ____________ చూసె.
   అ) రబ్బరుబొమ్మ ఆ) చెక్కబొమ్మ ఇ) శివుని బొమ్మ
2. ____________ చెప్పుకొనుచు వచ్చుచుండినారు.
   అ) కథలెల్ల ఆ) వింతలెల్ల ఇ) కబురులెల్ల
3. మక్కువతో కొన్న ____________ ముక్కలాయె.
   అ) బండి ఆ) కడవ ఇ) బొమ్మ

ఇ. **జతపరచండి.**

| | | |
|---|---|---|
| 1. | అపాయమ్ము నుండి చెలుని | అ) గండమంత గడచిపోయెను |
| 2. | వేగముగ బండి యొకటి | ఆ) మేలుబాట చూపించెను. |
| 3. | బాలలందర కతడొక్క | ఇ) ఆదుకొంటి చాలనుచును |
| 4. | బండి అంత దాటిపోయెను | ఈ) వెనుక నుండి వచ్చుచుండె |

ఈ. **ఆకృతి ఆధారంగా నాలుగు వాక్యాలు రాయండి.**

బాలుడు మిత్రుని రక్షించిన విధం

- బండి రాక గమనించుట
- బొమ్మ విసిరి వేయుట
- మిత్రుని దూరముగా నెట్టుట.

## IV. స్వీయ స్పందన

అ. రహదారిపై నడుస్తున్నపుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, పాటించవలసిన నియమాలను గురించి 10 వాక్యాలు రాయండి.

ఆ. వరద బాధితులకు ఎటువంటి సహాయ, సహకారాలను అందించగలరో రాయండి.

## V. భాషావగాహన

అ. **కింది వాక్యాలలో గుర్తించబడిన పదాలు ఏ భాషాభాగాలో తెలపండి.**

1. బాలుడొకడు మిత్రునితో వెళ్ళినాడు. ______
2. వచ్చుచుండినారు వారు. ______
3. పడబోయెను బండి క్రింద ______
4. మిత్రుని దూరంగా నెట్టినాడు. ______

ఆ. **కింది పదాలను విడదీసి రాయండి.**

1. తీర్థమంత = ______ + ______
2. వింతలెల్ల = ______ + ______
3. కాంచినట్టి = ______ + ______
4. బాలలందరు = ______ + ______
5. తిమిరములముకొను = ______ + ______

ఇ. **వాక్యాంగములను గుర్తించి రాయండి.**

| | | కర్త | కర్మ | క్రియ |
|---|---|---|---|---|
| 1. | బాలుడు మిత్రునితో వెళ్ళినాడు. | | | |
| 2. | మిత్రుడు బండి క్రింద పడబోయెను. | | | |
| 3. | మిత్రుని బాలుడు దూరంగా నెట్టినాడు. | | | |
| 4. | భరతవాణిని వివేకానందుడు వినిపించెను. | | | |

## VI. సృజనాత్మకత

1. గేయాలను చదివి సొంతంగా భావాలను రాయండి.
2. ఏదేని సంఘటనపై గేయరచన గావించండి.

## VII. లేఖన నైపుణ్యాలు:

1. నీవు చూసిన ప్రమాదరకర సంఘటనను గురించి మిత్రునకు లేఖ రాయుము.
2. మీ మిత్రుడు ఆపదలో నీకేవిధంగా సహాయం చేసినది మీ సోదరునకు లేఖ రాయుము.
3. కింది ఆంగ్ల పొడుపు కథలను తెలుగులోకి అనువదించండి, సమాధానం రాయండి.

I have wings
But I am not a bird
I am small and colourful
I fly on flower plants
I use to be a cater Pillar
I am a ........

I am a small insect
I have eight legs
I Knit my web,
and catch my food
Who Am I...... ?

విద్యార్థులారా! కిందటి తరగతిలో విభక్తులు – ప్రత్యయాలు నేర్చుకున్నారు కదా! వాటిని మరోసారి మననం చేసుకోండి. రెండు పదాల మధ్య సంబంధాలను తెలియజేయు వర్ణములు లేదా వర్ణ సముదాయమును 'విభక్తులు' అని అంటారు. ఈ విభక్తులు ఎనిమిది రకాలు అవి.

### విభక్తులు

| | విభక్తులు | ప్రత్యయాలు |
|---|---|---|
| 1 | ప్రథమా విభక్తి | డు, ము, వు, లు |
| 2 | ద్వితీయా విభక్తి | నిన్, నున్, లన్, కూర్చి, గురించి |
| 3 | తృతీయా విభక్తి | చేతన్, చేన్, తోడన్, తోన్ |
| 4 | చతుర్థీ విభక్తి | కొఱకున్, కై |
| 5 | పంచమీ విభక్తి | వలనన్, కంటెన్, పట్టి |
| 6 | షష్ఠీ విభక్తి | కిన్, కున్, యొక్క, లోన్, లోపలన్ |
| 7 | సప్తమీ విభక్తి | అందున్, నన్ |
| 8 | సంబోధన ప్రథమా విభక్తి | ఓ, ఓయి, ఓరి, ఓసి |

### నేనివి నేర్చుకున్నా :

- సమయస్ఫూర్తితో పనులు చేయుట.
- ఆపదలో ఉన్న వారికి సహాయపడు విధము.

ఉ.సూ.: మిత్రలాభము, మిత్రభేదముల కథలను చదివి విద్యార్థులకు తెలపండి.
వి.సూ.: స్నేహం యొక్క గొప్పతనాన్ని మీ స్నేహితులతో చర్చించండి.

I8K9C5